వ్యవసాయ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

కేడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి



ఎ.కొండూరు: రైతులు వ్యవసాయ రుణాలు సద్విని యోగం చేసుకోవాలని కేడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి అన్నారు. మండలంలోని తూర్పు మాధవరం గ్రామంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నిధులు రూ.27లక్షలతో నూతనంగా నిర్మించిన పీఏ సీఎస్ కార్యాలయాన్ని శనివారం ఆమె ప్రారంభిం చారు. కార్యక్రమంలో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, జెడ్పీటీసీ భూక్య గనియా, సర్పంచ్ కె.వెంకట సీతమ్మ, పీఏసీఎస్ చైర్మన్ వి.రామకృష్ణారావు, వైఎ స్సార్‌సీపీ మండల యూత్ అధ్యక్షుడు కె.చెన్నారావు, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీ కేశినేని నానిని కలిసిన నిడుముక్కల



ఇబ్రహీంపట్నం: వైఎస్సార్ సీపీ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ కేశినేని శ్రీనివాస్ (నాని)ను వైఎ స్సార్ సీపీ జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు నిడుముక్కల శివశంకర రావు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. కేశినేని భవన్‌లో ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛం అం దజేసి అభినందనలు తెలిపారు.

తెలుగు లోగిళ్లలో ఆనందాలు పంచే సంక్రాంతి

- కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోండి
- ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

మైలవరం: తెలుగు లోగిళ్లలో ఆనందాలు పంచే సంక్రాంతిని సంప్రదాయం ప్రకారం అందరూ సంతోషంగా జరుపుకో వాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆకాంక్షించారు. ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ మేరకు మైలవరంలోని శాసనసభ్యుని కార్యా లయం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. మైలవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు సంక్షేమం కోసం సుమారు రూ.1200 కోట్లకు పైగా ఖర్చు చేశామన్నారు. అభివృద్ధి పను లకు దాదాపు రూ.300 కోట్లకు పైగా మంజూరు చేశామ న్నారు. నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో 20 వేల మందికి పైగా నిరుపేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి నట్లు తెలిపారు. మైలవరం అభివృద్ధికి తన శక్తి కొలదీ సాధ్య మైనంత మేరకు ఎక్కువగా నిధుల మంజూరుకు కృషి చేశానన్నారు. నీతి, నిజాయితీలతో అవినీతి రహి తంగా పారదర్శక పాలన అందించినట్లు పేర్కొన్నారు. ప్రజలు జూద క్రీడలకు దూరంగా ఉంటూ సంప్రదాయ క్రీడల్లో పాల్గొంటూ సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యు లతో ఆనందంగా జరుపుకోవాలన్నారు.



వసంత కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే, మైలవరం

గోదాదేవి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సారె

పెనుగొలను(గంపలగూడెం): ధనుర్మాసోత్సవాల్లో భాగంగా పెనుగొలను సీతారామచంద్రస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి శనివారం మహిళలు భక్తిశ్రద్ధలతో సారె సమర్పిం చారు. ఉదయాన్నే మహిళలు తిరుప్పావై పఠనం గావించారు. సారె సామగ్రిని చేత పట్టుకుని గ్రామంలోని ప్రధాన రహదా రుల్లో ఊరేగింపు జరిపారు. అనంతరం ఆలయానికి చేరుకుని నూతన వస్త్రాలు, పసుపు, కుంకుమ, గాజులతో పాటు వివిధ రకాల పండ్లు, స్వీట్లు, డ్రైఫ్రూట్స్‌ను గోదాదేవి అమ్మవారి విగ్రహం ముందు ఉంచి ఘనంగా సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తిరునగరి భాస్కరాచార్యులు ప్రత్యేక పూజలు జరిపారు. ధనుర్మాసం విశిష్టతను అర్చకులు భక్తులకు వివరించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు కోట నాగేశ్వరరావు(బాబు), వెంకటేశ్వరరావు(దాసు), పలు వురు భక్తులు పాల్గొన్నారు.

గోదాదేవికి సారె సమర్పణ

తిరువూరు: ధనుర్మాస ముగింపు సందర్భంగా శనివారం తిరు వూరులోని పలు దేవాలయాల్లో గోదాదేవికి సారె సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. రాజుపేట శ్రీవీరాంజనేయ స్వామి ఆలయంలో చీరెసారెలను గోదాదేవికి సమర్పించారు. తిరు ప్పావై పఠిస్తూ మహిళాభక్తులు అమ్మవారికి విశేషపూజలు జరిపారు. శ్రీవెంకటాచలస్వామి ఆలయంలో ధనుర్మాసో త్సవాలు నిర్వహించిన అర్చకులు దేవయాజనం వేణుగోపా లాచార్యులు, వితలాచార్యులను వైష్ణవ గోష్ఠి సభ్యులు సన్మానించారు. శ్రీరాజ్యలక్ష్మీ సమేత రంగనాయకస్వామి ఆలయం, శ్రీకోదండ రామాలయాల్లో విష్ణు సహస్ర నామ పారాయణ, తిరుప్పావై తదితర కార్యక్రమాలు జరిగాయి.



పెనుగొలను సీతారామచంద్రస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి సారె సమర్పించిన మహిళలు











వధువు గది నిర్మాణానికి రూ.5లక్షల వితరణ

మెట్టగుట్ట(గంపలగూడెం): పెనుగొలను శివారు శ్రీ శేషా చల శ్రీనివాసస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న క ల్యాణ మండపంలో వధువు గది నిర్మాణానికి ఒక భక్తుడు శనివారం రూ.5లక్షలు వితరణగా ఇచ్చారు. మండలంలో ని చల్లగుండ్లవారిపాలెంకు చెందిన మోటకట్ల శ్రీధర్‌రెడ్డి, రాధిక దంపతులు ఈ మొత్తాన్ని ఆలయ కమిటీ అధ్యక్షుడు జొన్నల ప్రతాపరెడ్డికి అందజేశారు. అర్చకులు దాత దంప తులను ఆశీర్వదించగా, అధ్యక్షుడు ప్రసాదం అందజేశారు.



కల్యాణ మండపంలో వధువు గది నిర్మాణానికి వితరణ ఇస్తున్న మోటకట్ల శ్రీధర్‌రెడ్డి దంపతులు





బ్రాహ్మణ మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

మైలవరం: మైలవరం గాయత్రీ లలితా బ్రాహ్మణ మహిళా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని బ్రాహ్మణ మహిళలకు శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మైలవరానికి చెందిన చిన్మయి, లక్ష్మీనాగసాయి, కృష్ణకుమారి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమ తులు గెలుచుకున్నారు. విజేతలకు బుద్ధిరాజు భాను, ఏడీ ప్రసాద్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మారుతి, రాధాకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వస్త్రదానం

తిరువూరు: స్థానిక మధిర రోడ్డులోని తెలుగు బాప్టిస్టు చర్చి ఆవరణలో శనివారం దివ్యాంగులకు వస్త్ర దానం చేశారు. జీసస్ సర్వెంట్స్, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షుడు రెవరెండ్ మాదాసు ఫిలిప్ ఆధ్వర్యంలో తిరు వూరు మండలంలోని దివ్యాంగులకు చీరెలు, ధోవతులు అందజేశారు.

కోడిపందేల బరులు ధ్వంసం

తిరువూరు: సంక్రాంతి జూదాల నిర్వహణకు ఏర్పాటు చేసిన బరులను తిరువూరు పోలీసులు శనివారం ధ్వంసం చేశారు. కోడిపందేలు, ఇతర జూదాల నిర్వ హణకు ఎటువంటి అనుమతులు లేవని, జూదాలకు పాల్పడితే కేసులు నమోదు చేసి రౌడీషీటు తెరుస్తామని ఎస్‌ఐ సతీష్ హెచ్చరించారు. తిరువూరు, మల్లేల, మునుకుళ్ల, ఎర్రమాడు, ముష్టికుంట్ల, కాకర్ల, తోకపల్లి మామిడితోటలను కోడిపం దేల నిర్వహణకు సిద్ధం చేయగా, వాటిని ధ్వంసం చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

పొగమంచుతో ఒకే చోట రెండు ప్రమాదాలు

జి.కొండూరు: పొగమంచు కారణంగా ఒకే ప్రదేశంలో రెండు రోడ్డు ప్రమాదాలు సంభవించిన ఘటన జి.కొండూరు శివారు బైపాస్‌రోడ్డుపై శనివారం ఉదయం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళ్తే... ఎన్టీఆర్ జిల్లా మైలవరం గ్రామానికి చెం దిన ఎం.ఆంజనేయులు తన ద్విచక్ర వాహనంపై శనివారం ఉదయం మైలవరం వైపు నుంచి జి.కొండూరు వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో జి.కొండూరు శివా రులోని బైపాస్‌రోడ్డుపై శివసాయి హోటల్ సమీపంలోకి రాగానే వేగ నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన ఇనుప డబ్బాలను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలైన ఆంజనేయులుని 108 అంబులెన్స్‌లో విజయవాడకు తరలించారు. ఈ ప్రమాదం జరిగిన పది నిమిషాల వ్యవధిలోనే నూజివీడు వైపు వెళ్తున్న అం బులెన్స్‌ను మొదట ప్రమాదం జరిగిన ప్రదేశంలోనే ఎదురుగా వస్తున్న లారీ ఢీకొ ట్టింది. స్వల్ప గాయాలైన అంబులెన్స్ డ్రైవర్ పెండెం నాగేంద్రను రోడ్డు భద్రతా సిబ్బంది మైలవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని పరిశీ లించిన జి.కొండూరు పోలీసులు ఈ రెండు ప్రమాదాలు పొగమంచు కారణం గానే జరిగినట్లు నిర్ధారణకు వచ్చారు. బాధితుల నుంచి ఫిర్యాదు అందాక కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్‌ఐ షబ్బీర్ ఆహ్మద్ తెలిపారు.

నియోజకవర్గ స్థాయికి ఎంపికైన జట్లు

ఇబ్రహీంపట్నం: ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా మండలంలో ఖోఖో నుంచి రెండు, కబడ్డీ నుంచి రెండు జట్లు నియోజకవర్గ స్థాయికి అర్హత సాధించినట్లు ఎం పీడీవో రామకృష్ణనాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొండపల్లి మున్సి పాలిటీ 5వ సచివాలయం మహిళల ఖోఖో జట్టు, 3వ సచివాలయం పురుషులు, మహిళల కబడ్డీ జట్లు, కేతనకొండ-1 జట్టు ఎంపికయ్యాయన్నారు. ఈనెల 20న క్రికెట్ సెమీఫైనల్స్‌లో మూలపాడు-1-కేతనకొండ, దాములూరు వర్సెస్ ఇబ్ర హీంపట్నం-3 జట్లు తలపడతాయన్నారు. వాలీబాల్ మ్యాచ్‌లు 18 నుంచి 20వ తేదీ వరకు జెడ్పీ బాలికల పాఠశాలలో, బ్యాడ్మింటన్ క్రీడలు 18నుంచి 20వరకు బీకాలనీ కోర్టులో ప్రారంభమవుతాయన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తిరువూరు: స్థానిక సంక్షేమ వసతిగృహాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం జరిగింది. 1973–1989 సంవత్సరాల నడుమ తిరువూరులోని జర్మన్ హాస్టల్, సాంఘిక సంక్షేమ, వెనుకబడిన సంక్షేమ వసతిగృహాలలో ఉన్న పోస్టు బేసిక్ స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పూర్వ విద్యార్థులు తిరువూరు సమీ పంలోని మామిడితోటలో సమావేశమయ్యారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్న పలువురు తోటి విద్యార్థులను సత్కరించారు.

ప్రకటన

NTR జిల్లా, తిరువూరు మండలం ...

చింతల వెంకటరెడ్డి, తిరువూరు, NTR జిల్లా.

అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

విస్సన్నపేట: స్థానిక నూజివీడు రోడ్డులో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని వచ్చిన సమాచారం మేరకు సోదాలు నిర్వహించి 17 మద్యం సీసాలు స్వాధీన పర్చుకున్నట్లు ఎస్‌ఐ జీవీవీ సత్యనారాయణ శని వారం తెలిపారు. విక్రయ దారుని అరెస్టు చేసి కేసు నమోదు చేశామన్నారు.

నర్సింగ్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్

భవానీపురం(విజయవాడపశ్చిమ): విజ యవాడ, పరిసర ప్రాంతాల్లో నర్సింగ్ పూర్తి చేసిన ఏఎన్‌ఎం, జీఎన్‌ఎం, పోస్ట్ బీఎస్సీ, బీఎస్సీ, ఎంఎస్సీ నర్సింగ్ చేసిన విద్యార్థినీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇస్తున్నామని విన్ అకాడమీ నిర్వాహకుడు, కెరీర్ కౌన్సిలర్ సీహెచ్ మోహనరావు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు (నర్సింగ్ ఆఫీసర్, స్టాఫ్ నర్స్) కోసం నిర్వహించే కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌కు గొల్లపూడిలో స్థాపించిన తమ అకాడమీ ద్వారా కోచింగ్/ట్రైనింగ్ ఇస్తున్నామని చెప్పారు. తాము ఇచ్చే శిక్షణ ద్వారా దేశ, విదేశాల్లో మంచి ఉద్యోగాలు పొందే అవకాశం ఉందన్నారు.

అభివృద్ధి పథంలో గొల్లపూడి

విస్తరిస్తున్న వాణిజ్య, వైద్య రంగాలు

భవానీపురం(విజయవాడపశ్చిమ): ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామం అభివృద్ధి పథంలో పయ నిస్తోంది. కాలక్రమేణా వస్తున్న మార్పులకు అనుగుణంగా అపార్ట్ మెంట్ల సంస్కృతి పెరిగి విరివిగా అపార్ట్‌మెంట్ల నిర్మాణాలు జరి గాయి. వాటిల్లో నివసించే వేలాది మంది అవసరాలను తీర్చే విధంగా వాణిజ్య, వైద్య రంగాలు ఈ ప్రాంతంలో విస్తరిస్తున్నా యి. మహాత్మాగాంధీ హోల్‌సేల్ కమర్షియల్ కాంప్లెక్స్ గొల్లపూడి గ్రామ పరిధిలోనే ఉండటంతో మైలవరం నియోజకవర్గ ప్రజలు, చిన్నచిన్న వ్యాపారులు కిరాణా సరుకుల కొనుగోలుకు ఇక్కడికే వస్తుంటారు. కార్పొరేట్ వైద్య సేవలు అందించేందుకు ఆంధ్రా హాస్పిటల్ భవానీపురం బ్రాంచిని ఇక్కడ ఏర్పాటు చేశారు. రియల్ ఎస్టేట్ రంగం కూడా ఇక్కడ అభివృద్ధి చెందుతోంది. ఇక రెస్టారెంట్లు, స్వీట్ షాపులు, ఇనిస్టిట్యూట్‌లకు కొదవ లేదు. ఆధ్యాత్మిక పరంగా చూస్తే ప్రసిద్ధి చెందిన అయ్యప్ప స్వామి దేవా లయం, శ్రీవేణుగోపాలస్వామి దేవాలయం, శివాలయం, గం గానమ్మ గుడి ఉన్నాయి. దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనరేట్ కార్యాలయం, ఎస్ఎస్‌సీ బోర్డు వంటి పలు ప్రభుత్వ కార్యాల యాల ప్రధాన కేంద్రాలు ఈ గ్రామ పరిధిలోనే ఉండటం విశేషం.



గొల్లపూడి లోని మహాత్మాగాంధీ హోల్‌సేల్ కమర్షియల్ కాంప్లెక్స్

తిరువూరులో సంక్రాంతి సందడి

తిరువూరు: సంక్రాంతి పండుగ సందర్భంగా వినియోగదా రులతో తిరువూరులోని పలు షాపింగ్ మాల్స్, దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. మెయిన్‌రోడ్డులో బస్టాండు సెం టర్, చీరాల సెంటర్, జైబావి సెంటర్, సినిమాహాల్స్ సెం టర్లలో వస్త్ర దుకాణాలు, రెడీమేడ్, కిరాణా, ఎలక్ట్రానిక్స్ దుకాణాల వద్ద వాహనాల రద్దీతో శనివారం ట్రాఫిక్ జామ్ అయింది.

సహస్ర దీపాలంకరణ సేవ

తిరువూరు: స్థానిక శ్రీవేంకటాచలస్వామి దేవస్థానంలో శని వారం సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. ప్రతి నెలా శ్రవణా నక్షత్రం సందర్భంగా స్వామివారికి ఈ సేవను నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకులు దేవయా జనం వేణుగోపాలాచార్యులు, సత్యనారాయణాచార్యులు ఆధ్వర్యంలో వేంకటాచలస్వామికి విశేషపూజలు చేసిన అనంతరం భక్తబృందం సహస్ర దీపాలంకరణ చేశారు.











